# భారత నౌకాదళ పౌర ఉద్యోగుల సహకార సంఘం లిమిటెడ్

# THE INDIAN NAVY CIVIL EMPLOYEES CO-OPERATIVE SOCIETY LTD.


Regd. No. B. 1107
D-Block, 2nd Floor, HQENC Annexe Building, Naval Base,
VISAKHAPATNAM - 530 014
Phones : 2812661, 2754473, Cell: 9848608953
website : www.incecs.com Email id : incecs@gmail.com


## 2023-24 వార్షిక ద్వితీయార్ధ ప్రతినిధుల మహాజన సభ

## 2023- 24 SECOND BI-ANNUAL REPRESENTATIVE GENERAL BODY

తేది : 28-03-2024 సమయం : సా॥ 5:45 గం॥లకు

Date : 28-03-2024 Time : 5:45 PM

స్థలం : బొట్టా నరశింగరావు విజ్ఞానకేంద్రం కాన్ఫెరెన్సుహాల్, పరమేశ్వరీ థియేటర్ వెనుక వైపు , హైవేరోడ్‌లో ఊర్వశి జంక్షన్ దగ్గరగా, కంచరపాలెం, విశాఖపట్టణం.

Place : Botta Narasinga Rao Vignana Kendram Conference Hall, Back Side of the Parameswari Theater, In Highway Road, Near Urvasi Junction, Kancharapalem, Visakhapatnam

# 2023-24 వార్షిక ద్వితీయార్థ ప్రతినిధుల మహాజనసభ

**తేది : 28-03-2024 (గురువారం) సమయం : సా. 5.45 గంటలకు**

**స్థలం : బొట్టా నరశింగరావు విజ్ఞానకేంద్రం కాన్ఫెరెన్సు హాలు, పరమేశ్వరీ థియేటర్ వెనుకవైపు, హైవే రోడ్‌లో ఊర్వశి జంక్షన్ దగ్గరగా, కంచరపాలెం, విశాఖపట్టణం**

**ఎజెండా :**

1 సంతాప తీర్మానం.

2 కార్యదర్శి నివేదిక.

3 2024-25 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆమోదించుట.

4 ప్రమాద, ఆరోగ్య భీమా పథకాలు కొనసాగించుట.

5 డిఆర్‌బిఎఫ్ పథకానికి చేయు సవరణలు ఆమోదించుట.

6 స్కూల్ ఆర్.డిలను కొనసాగించుట.

7 విద్యా ప్రోత్సాహక బహుమతులను కొనసాగించుట.

8 బకాయిదారుల పై చర్యలు.

9 అధ్యక్షుని అనుమతితో ఇతరములు.

పాలకవర్గం తరపున
**వై అంజని రాజేష్**
కార్యదర్శి

విశాఖపట్టణం
తేది 13-3-2024

# 2023-24 Second Bi-Annual Representative General Body

**Date : 28-03-2024 (Thursday) Time : 5.45 PM**

**Place : Botta Narasinga Rao Vignana Kendram Conference Hall, Back Side of the Parameswari Theater, In Highway Road, Near Urvasi Junction, Kancharapalem, Visakhapatnam**

**Agenda:**

1) Condolence message.
2) Secretary's report.
3) To approve the proposed budget for the financial year 2024-25.
4) Continuation of PA and Mediclaim insurance Policies.
5) To approve Amendments made to DRBF Scheme
6) Continuation of School RD.
7) Continuation of Education merit scholarships.
8) Actions on defaulters.
9) Other points if any with the permission of the President.

on behalf of
Board of Management
**Y ANJANI RAJESH**
Secretary

Visakhapatnam
13-03-2024.

## ఆహ్వానం

2023-24 ఆర్థిక సంవత్సరంలో గడిచిన 11 నెలల కార్యకలాపాలను పరిశీలించి, 2024-25 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆమోదించుటకు, రాబోయే కాలంలో సొసైటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుటకు తేది 28-03-2024న గురువారం జరుగు మహాజనసభకు ప్రతినిధులు అందరూ హాజరై సభను జయప్రదం చేయాలని కోరుచున్నాము.

**ఎజెండా 1 : సంతాప తీర్మానం:** తేది.27-09-2023 నుండి నేటి వరకు మరణించిన సభ్యులందరికి మహాజన సభ సంతాపం తెలియజేస్తుంది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

**ఎజెండా 2 : కార్యదర్శి నివేదిక : ఆర్థిక కార్యకలాపాలు :** గత మహాజన సభ నుండి తేది. 12-03-2024 వరకు సభ్యులకు రూ. 48,53,81,495/-లు ఋణాలుగా అందించాము. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 90,21,39,471/-లు మన స్వంత నిధుల నుండి ఋణాలుగా ఇచ్చాము. దీనితో మన సొసైటి సభ్యులకు ఇచ్చిన ఋణాలు మొత్తం 226,76,71,557/- రూపాయలకు చేరుకున్నాయి. ఈ మధ్యకాలంలో సభ్యులు తమ ఫిక్సెడ్ డిపాజిట్లు రూ.17,77,46,017/- విత్‌డ్రా చేసుకున్నారు. ఫిక్సెడ్ డిపాజిట్లుగా ఈ మధ్యకాలంలో రూ. 22,66,45,165/-లు తీసుకోవడం వలన మన ఫిక్సెడ్ డిపాజిట్లు రూ. 117,68,77,504/-లకు చేరుకున్నాయి.

**డిఆర్‌బిఎఫ్ (DRBF) :** మరణించిన మన సొసైటి సభ్యుని కుటుంబ సభ్యులకు సహాయం అందించాలనే ఉద్దేశంతో పథకం రూపొందింది. అలాగే ఎప్పటికప్పుడు మరణాల రేటును అంచనా వేస్తూ నిధులు లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఈ పథకానికి సవరణలు చేసుకుంటున్నాము. సిఐటియు దాని మిత్రులు బాధ్యతలు చేపట్టిన నాటికి రూ.62,622/- డిఆర్‌బిఎఫ్ నిధులు ఉండేవి.

నేడు ఆ నిధులు 42.52 కోట్ల రూపాయలు ఉన్నాయి. 1990 నాటికి పదవీ విరమణ చేసిన లేదా చనిపోయిన సభ్యులకు రెండు రూపాయలు చొప్పున

## INVITATION

All the member delegates of the Society are cordially invited to the Representative General body Scheduled to be held on 28-03-2024 to review the last 11 months' performance of the Society and to accept the proposed budget for the year 2024-25 and other proposals. All the delegates are requested to attend and make success the general body.

**AGENDA 1: CONDOLENCE MESSAGE :** We pay respectful homage to all the members who were expired between 27-09-2023 to till date. We Express our deep Sorrow and Sympathy to the bereaved families.

**AGENDA 2: SECRETARY'S REPORT**

**a) Financial Position:** From the last General body to 12-3-2024 we have Disbursed the loans of Rs 48,53,81,495/-. During this financial year, we have disbursed a total loan of Rs.90,21,39,471/- from our funds and the total amount of loan issued to members is Rs.226,76,71,557/-. In this period, members withdrew their fixed deposits of Rs 17,77,46,017/-. At the same time, we have collected an amount of Rs.22,66,45,165/-. Now the total fixed deposits with Society as of today is Rs.117,68,77,504/-.

**DRBF:** The scheme is introduced to assist the family members of a deceased member of our society. Also, we are making amendments to this scheme keeping in view the availability of funds by estimating the mortality rate. At the time CITU and its allies took over, an amount of Rs.62,622/- was there for in DRBF funds.

Today those funds are increased to Rs. 42.52 Cr. In the 1990s, an amount of Rs.2/- was collected from each member on a particular month and paid

వసూలు చేసి ఆ నెలలో ఎంత వసూలు అయితే అంతే ఇచ్చేవారు. ఒక స్థిరమైన పథకము ఆరోజు లేదు. 1992 సంవత్సరంలో నెలకి ప్రతి సభ్యుడు పది రూపాయలు చెల్లించే పద్ధతుల్లో పథకం రూపకల్పన చేశారు. చనిపోయిన సభ్యులకు 10,000 రూపాయలు ఇచ్చేవారు. 2008 సంవత్సరంలో నెలవారీ రుసుమును 150 నుండి 250 రూపాయలకు పెంచి చనిపోయిన సభ్యుల కుటుంబ సభ్యులకు 1,20,000 రూపాయలు మొదట్లో ఇచ్చేవారు. సభ్యుడు చెల్లించే నెలవారీ రుసుము రూ. 250లును ఎటువంటి మార్పు చేయకుండానే సహాయం మొత్తం 2 లక్షల రూపాయలను ప్రస్తుతం ఇస్తున్నాము. మరణ సహాయాన్ని పెంచే అవకాశాలు పరిశీలించమని ముగ్గురు సభ్యులతో కమిటీని వేశాము. ఆ కమిటి చేసిన సూచనల మేరకు, ప్రస్తుతం చెల్లిస్తున్న నెలవారీ రుసుమును 250 రూపాయలను పెంచకుండానే, మరణ సహాయాన్ని 3,00,000 (మూడు లక్షలు) రూపాయలకు పెంచాలని పాలకవర్గం నిర్ణయించింది.

సొసైటి పరిధిలో మరణాల సంఖ్య తగ్గడంతో ప్రీమియం పెంచకుండానే మరణ సహాయ నిధిని పెంచుకోగలుగుతున్నాము. ఈ పథకం ప్రారంభించినప్పుడు రిటైర్ అయిన సభ్యులకు వారు చెల్లించిన రుసుములో కేవలం 50 శాతం మాత్రమే చెల్లించేవారు. ఇప్పుడు సభ్యుడు చెల్లించిన రుసుములు మొత్తంతో పాటు ఫిక్సెడ్ డిపాజిట్ మీద చెల్లిస్తున్న వడ్డీలో సగము చెల్లిస్తున్నాము. ఈ పథకంలో అంతర్భాగంగా ఉన్న రుణమాఫీ పథకాన్ని కొనసాగిస్తూనే, కమిటి సూచన మేరకు మరణ సహాయ పథకాన్ని ఇందులో అంతర్భాగం చేస్తున్నాము. ఈ మూడు పథకాలను మరింత లోతుగా అధ్యయనం చేసి ఇంకా మెరుగు పరుచుకోవలసి ఉన్నది. సొసైటి ఆర్థిక పరిస్థితులు పరిశీలించిన తర్వాత కమిటి ఈ క్రింది ప్రతిపాదనలు చేసింది.

1. ప్రస్తుతం సభ్యుల నుండి ప్రతి నెల డిఆర్‌బిఎఫ్ కి వసూలు చేస్తున్న రూ. 250/- లు కొనసాగించాలి.

to retiretired/deceased members. There was no formal scheme. In the year 1992, a scheme was introduced in which an amount of Rs. 10 per month was collected from each member and an amount of Rs 10,000 was given to deceased family members. In the year 2008, the monthly subscription was increased from Rs 150 to Rs 250 and Rs 1,20,000 was initially given to the family members of the deceased subsequently, the amount of assistance was given to Rs. 2 lakh without any change in the subscription of Rs 250. We constituted a three-member committee to look into the possibilities of increasing the death benefit. As per the recommendations of the committee, the board of management has decided to increase the death grant to Rs.3,00,000 (three lakhs) without increasing the existing subscription of Rs.250.

With the reduction in the number of deaths within the society, we can increase the death benefit fund without increasing the subscription amount. When the scheme was launched, retired members were paid only 50% of their contribution amount. At present, we are paying the total contribute amount along with half percent of interest which was paid on fixed deposits. In addition to continuing the loan waive off scheme, Death benefit scheme was made as integral part of the DRBF scheme. As per the suggestion given by committee. These three schemes need to be improved with further improvements. After examining the financial status of the Society, the Committee made the following recommendations.

1. At present, an amount of Rs 250 per month is being collected for DRBF scheme should be continued.

2. ప్రస్తుతం చనిపోయిన సభ్యుల కుటుంబమునకు ఇస్తున్న 2 లక్షల రూపాయలను 3 లక్షలకు పెంచవచ్చును.

3. పదవి విరమణ లేదా బదిలి అయిన సభ్యులకు గత కమిటి ఇచ్చిన, ప్రస్తుతం సొసైటీలో కొనసాగుతున్న వాటిని కొనసాగించాలి.

4. ప్రతి 5 సంవత్సరములకు ఒకసారి లేదా అవసరమని పాలకవర్గం భావించినప్పుడు దీని అమలును, నిధుల లభ్యతను తప్పనిసరిగా సమీక్షించి అవసరమైన మార్పులను ఈ పథకాలలో చేపట్టాలి.

5. మరణ సహాయ నిధి పథకాన్ని డి ఆర్ బి ఎఫ్ పథకానికి అనుబంధంగా కొనసాగించాలని గత కమిటి తేదీ 4 మార్చి 2022న ఇచ్చిన రిపోర్టులో ప్రతిపాదించినది. దానిని అమలు జరిపితే మంచిదని భావిస్తున్నాము.

6. డిఆర్‌బిఎఫ్‌లో కొనసాగుతున్న మూడు పథకాలు ఒకటిగా చూపించిన, వాటి నిర్వహణ నిధుల లభ్యత ఏ పథకానికి ఆ పథకం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

డిఆర్‌బిఎఫ్ కమిటి పరిశీలన తరువాత వారి లెక్కల ప్రకారం రాబోయే 10 సంవత్సరముల నాటికి (అంటే 2033 సంవత్సరం నాటికి) 87.71 కోట్ల రూపాయలు నిధులతో డిఆర్‌బిఎఫ్ పరిపుష్టంగా ఉంటుంది. మరణ సహాయ నిధి నిధులు దీనికి కలిపితే నిధులు మరింత పెరగవచ్చును అని అభిప్రాయపడ్డారు.

<u>**ఋణమాఫీ పథకం :**</u> మరణించిన సొసైటి సభ్యులు యొక్క ఋణము వారి కుటుంబ సభ్యులకి గాని, ష్యూరిటీదారులకు గాని భారం కాకూడదన్న మన అందరి కోరిక మేరకు తేది 1-4-2019 నుండి ఈ పథకాన్ని అమలు జరుపుతున్నాము. ఋణాలపై వసూలు చేసిన 9 శాతం వడ్డీలో దీనికి 0.5% వడ్డీని కేటాయిస్తున్నాము. గత 11 నెలల కాలంలో 18 మంది సభ్యులు మరణించారు. పట్టికలో తెలిపిన ప్రకారం ఈ పథకం క్రింద 9 మంది సభ్యులకు 23,10,836/- రూపాయలు ఋణాన్ని మాఫీ చేయడం జరిగింది. ఈ పథకం ప్రారంభించి 5 సంవత్సరాలు కావస్తున్నది. మరణాలు సంఖ్య పెరిగినప్పటికీ ఎటువంటి ఒడుదుడుకులకు లోను

2. The present 2 lakh rupees given to the family of deceased members can be enhanced to 3 lakhs.

3. Retiring/ transferred members benefit should be continued which are existing now.

4. It is suggested to review the scheme for every five years or when ever board of management feels to review and necessary amendments are to be made to these schemes.

5. The last committee in its report dated 4th March 2022 proposed to continue the Death Benefit Fund Scheme along with the DRBF Scheme. It would be better if we implement it.

6. Even though three schemes in DRBF are shown as one, but care should be taken to ensure the availability of funds for their maintenance treating them as individual schemes.

According to the DRBF Committee's observations, the amount of Rs 87.71 crore will be in the next 10 years (i.e by the year 2033). It is opinied that if the funds for DBF funds are added to this, the funds can increase further.

<u>**Loan Waive off Scheme:**</u> This scheme is implemented wef 1-4-2019 as per the request of everybody that, the loan of the deceased members of the society should not be a burden on their family members or sureties. We are allocating 0.5% out of the 9% interest which is charged on loans. 18 members have died in the last 11 months. As shown in the table, 23,10,836/- rupees loan was waived off for 9 members under this scheme. The scheme was introduced 5 years ago. Members should note that despite the increase in the number of deaths, this

కాకుండా ఇప్పటి వరకు మన అంచనాలకు అణుగుణంగానే ఈ ఋణమాఫీ పథకం నడుస్తున్నదని సభ్యులు గమనించగలరు. ఈ పథకంలో మెరుగుదలకు త్వరలో చర్యలు చేపట్టాలని పాలకవర్గం భావిస్తున్నది.

loan waive off scheme is running as per our expectations so far without any fluctuations. The board of management opining to take steps for betterment.

**STATEMENT UNDER LOAN WAIVE OFF SCHEME (FROM 01-04-2023 to 12-03-2024)**

| SNO | GLNO | NAME | AGE | EMPNO | DEPT. | UNIT | LOAN | ASSETS | Waive off |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 20439 | SHIBANARAYAN BARIK | 33 | 21855Y | MDM | NDV | 4,20,948 | 2,40,695 | 1,80,253 |
| 2 | 18541 | B.VASUDEVA KUMAR | 37 | 20711 | MDS | NDV | 5,46,084 | 2,93,659 | 2,52,425 |
| 3 | 17234 | P.RAMESH | 43 | 87025 | MDS | NDV | 5,44,325 | 2,70,005 | 2,74,320 |
| 4 | 21475 | E.BHASKARA RAO | 43 | 23313 | MPS | NDV | 5,17,527 | 2,63,081 | 2,54,446 |
| 5 | 12397 | J.SRINIVASA GUPTA | 53 | 19403Z | M.OUT | NDV | 5,48,228 | 3,24,223 | 2,24,005 |
| 6 | 19157 | S.V.V.CHANDRA SEKHAR | 45 | 7058 | | MOV-NI | 4,45,430 | 2,92,115 | 1,53,315 |
| 7 | 14510 | T.KONDALA RAO | 51 | 86616 | WEAPON | NDV | 5,86,539 | 3,12,866 | 2,73,673 |
| 8 | 13967 | N.SRIRAMA MURTHY | 50 | 86288 | MPM | NDV | 7,49,550 | 3,50,356 | 3,99,194 |
| 9 | 22209 | G.DIVAKAR | 32 | 22535 | ELE | NDV | 5,62,187 | 2,62,982 | 2,99,205 |
| | | | | | | | | | **23,10,836** |

**మరణ సహాయ నిధి (DBF) :** ఈ పథకమును తేది 1-05-2022న ప్రారంభించాము. పథకం ప్రారంభంలో 6774 మంది సభ్యులు స్వచ్ఛందంగా చేరారు. ఈ పథకంలో చేరిన సభ్యులు నెలకి 150 రూపాయలు చెల్లిస్తారు. ఎవరైనా సభ్యులు చనిపోతే అది ఎటువంటి మరణమైనా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం సొసైటి చెల్లిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో ఉన్న 18 మంది సభ్యులు మరణించారు. 15 మందికి రూ. 5లక్షల చొప్పున 75 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం అందించాము. వీరికి డిబిఎఫ్ నిధులను మరణించిన సభ్యులు పని చేసిన యూనిట్లు, డిపార్టుమెంటు/సెంటర్లలోని అధికారుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు చెక్కులు ద్వారా అందించడం జరుగుతున్నది. దీనికి సహకరించిన అధికారులకు ధన్యవాదములు. ఇద్దరు సభ్యులు ఈ పథకంలో చేరకపోవడం వలన వారికి చెల్లించలేకపోయాము. ఒక సభ్యుని సంబంధించిన మరణ

**Death Benefit Fund (DBF):** The scheme was started on 1-05-2022. At the time of beginning of the scheme 6774 members joined voluntarily. Members in this scheme will pay Rs 150 per month. In case of death of any member, the society will pay a financial assistance of Rs.5 lakhs to their family members irrespective of nature of death. 18 members in the scheme expired during the financial year 2023-24. We have provided financial assistance of Rs 75 lakhs to 15 members at the rate of Rs 5 lakhs to each. The cheques were disbursed to family members of the deceased members through the officers of the units, departments/centres where the members worked. Thanks to the officials who extended cooperation. We could not pay two members as they did not join the scheme. One Member's

| STATEMENT UNDER DBF SCHEME (FROM 01-04-2023 to 12-03-2024) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| SNO | GLNO | NAME | AGE | EMPNO | DEPT | UNIT | DBF |
| 1 | 20439 | SHIBANARAYAN BARIK | 33 | 21855Y | MDM | NDV | 5,00,000.00 |
| 2 | 18541 | B.VASUDEVA KUMAR | 37 | 20711 | MDS | NDV | 5,00,000.00 |
| 3 | 17234 | P.RAMESH | 43 | 87025 | MDS | NDV | 5,00,000.00 |
| **4** | **10592** | **S.CHINNAM NAIDU** | **59** | **86631** | **MMAT** | **NDV** | **NOT APPLICABLE** |
| 5 | 15247 | K.BHEEMA | 52 | 1003 | INS DEGA | DEGA | 5,00,000.00 |
| 6 | 18661 | K.YESUBU | 58 | 730 | MOV | MOV-IND | 5,00,000.00 |
| 7 | 11306 | M.RAMA KRISHNA | 58 | 19403 | M.FAB | NDV | 5,00,000.00 |
| 8 | 21475 | E.BHASKARA RAO | 43 | 23313 | MPS | NDV | 5,00,000.00 |
| 9 | 15241 | P.SURESH KUMAR | 53 | 812 | OFFICERS | MOV | 5,00,000.00 |
| 10 | 12397 | J.SRINIVASA GUPTA | 53 | 19403Z | M.OUT | NDV | 5,00,000.00 |
| 11 | 17808 | T.LAKSHMAYYA | 55 | 2703 | SBC | SBC | 5,00,000.00 |
| 12 | 19157 | S.V.V.CHANDRA SEKHAR | 45 | 7058 | | MOV-NI | 5,00,000.00 |
| 13 | 23431 | K.ESWARA RAO | 34 | 23676K | ENGG | NDV | 5,00,000.00 |
| 14 | 19966 | G.RADHA KRISHNA MURTHY | 44 | 21325 | M.MAT | NDV | 5,00,000.00 |
| 15 | 13967 | N.SRIRAMA MURTHY | 50 | 86288 | MPM | NDV | 5,00,000.00 |
| 16 | 14510 | T.KONDALA RAO | 51 | 86616 | WEAPON | NDV | 5,00,000.00 |
| 17 | 22371 | OMMI SHIVA KUMAR | 29 | 22654 | FAB | NDV | **Pending** |
| **18** | **22209** | **G.DIVAKAR** | **32** | **22535** | **ELE** | **NDV** | **NOT APPLICABLE** |

ధృవీకరణ పత్రాలు సొసైటికి చేరగానే 5 లక్షల రూపాయలు చెల్లించి వేస్తాము. ఈ పథకంలో నేటికి 77 లక్షల రూపాయలు సొసైటి దగ్గర మిగులు నిధులు ఉన్నాయి. మరణ సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 31 మంది కుటుంబ సభ్యులకు 1,55,00,000 (ఒక కోటి 55 లక్షలు) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ పథకం రూపకల్పన చేసినప్పుడు నెలకు 2 మరణాలు చొప్పున 24 మంది మరణిస్తారని గత సర్వేలు మరియు అనుభవాల అంచనాలతో ఈ పథకాన్ని రూపొందించాము. ప్రస్తుతానికి మరణాల సంఖ్య పెరిగిన, పథకం రూపొందించినప్పుడు వేసిన అంచనాలు కంటే తక్కువగా ఉన్నాయి. తేది 03-3-2024న మరణించిన మన సభ్యులు స్వర్గీయ జి. దివాకర్ గారు, GL.NO. 22209, EMP.NO 22535, CNO 81, ELECTRICAL డిపార్ట్మెంట్ వారు మరణ సహాయ నిధి పథకంలో లేరని తెలియజేయుటకు విచారిస్తున్నాము.

death certificate was not submitted. An amount of Rs. 5 lakhs will be paid as and when the death certificate is submitted. Even today the society has surplus funds of 77 lakh rupees in this scheme. Rs. 1,55,00,000 (One Crore 55 Lakhs) financial assistance has been provided to 31 family members so far through the Death Relief Fund scheme. We have designed this scheme based on past surveys and anticipated estimates that 24 people will die at the rate of 2 deaths per month when this scheme is introduced. The death rate was less than expected. It is regret to inform that one of our members Late G. Diwakar who expired on 03-3-2024, GL NO. 22209, SK, EMP NO. 22535, C NO. 81, ELE Department is not a member of the Death Benefit Scheme.

కొద్దిమంది నాయకులు మొదట్లో ఈ పథకంలో చేరడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. నేడు ఆ నాయకులు ఈ పథకంలో చేరుతున్నందుకు చాలా ఆనందిస్తున్నాము. వీరి కారణంగా గతంలో చేరని 381 వీరి సహచరులకు పథకంలో చేరుతున్న సమాచారాన్ని ఇవ్వాలని, వారు కూడా చేరేటట్టు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రస్తుతం చేరుతున్న వారు 2 సంవత్సరాల నిధులు ఒకేసారి చెల్లించుటకు ఇబ్బంది పడుతున్నట్లు చెప్తున్నారు. ఇటువంటి వారికి వాయిదాల పద్ధతిలో జీతం నుండి రికవరీ చేయుటకు, లేదా వారి త్రిఫ్ట్ డిపాజిట్ ఒకేసారి తీసుకునే పద్ధతి గురించి ఆలోచిస్తున్నాము.

**<u>ప్రమాద భీమా కొనసాగింపు :</u>** మన సొసైటి సభ్యులకు, వారి కుటుంబ సభ్యులు ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆర్థిక సహకారం అందించుటకు గత 31 సంవత్సరాల నుండి ప్రమాద భీమా పథకాన్ని అమలు జరుపుతున్నది. మన సొసైటి సభ్యులు శ్రీ కె గోపి కృష్ణ గారు, GLNO 17294, EMP.NO 86801, MPM,ND(V) వారి జీవిత భాగస్వామి రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తూ మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి ప్రమాద భీమా క్లెయిమ్ మొత్తం 10,00,000 (పదిలక్షల) రూపాయల చెక్కును గౌరవ SRI T.N.ROY, CAO, CCPO, HQENC వారి చేతుల మీదుగా నామిని అయిన సదరు సభ్యుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన గౌరవ CCPO గారికి మరియు న్యూ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. మన సొసైటి సభ్యులు శ్రీ ఈ భాస్కరరావు గారు, GLNO. 21475, EMP.NO 23313, CNO.01PN, MPS,ND(V) వారు మరియు సభ్యుడు శ్రీ ఓ శివ కుమార్ గారు, GLNO 22371, EMP.NO 22654, CNO. 11, FAB,ND(V) వారు వివిధ ప్రమాదాలలో మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారు సొసైటికి ఇచ్చిన పత్రాలను ఇప్పటికే ఇన్సూరెన్స్ కంపెనీ వారికి అందజేయడం జరిగింది. క్లెయిమ్ నిమిత్తం అవసరమైన మిగిలిన పత్రాలు ఇంకా వీరి కుటుంబ సభ్యుల నుండి రావాల్సి ఉన్నది.

Few leaders strongly opposed joining the scheme initially. Today we are very happy that those leaders also joined in this scheme. 381 members who did not join this scheme. We appeal to inform those 381 colleagues who did not join earlier and encourage them to join as well. Those who are currently enrolling are saying that they are struggling to pay 2 years of funds at once. For such people we are thinking of recovery from salary in installments or taking as thrift deposit at once.

**<u>Personal Accident Policy:</u>** Our society is running an accident insurance scheme for the past 31 years to provide financial support to members and their family members in case of accidental death. We regret to inform that spouse of one of Members of our society Mr. K. Gopi Krishna, GL No. 17294, CIN NO. 86801, CM, MPM, ND(V) expired accidentally in a road accident. A cheque of Rs.10,00,000 (Ten Lakhs) for their accident insurance claim was handed over to the nominee by Shri T N ROY, CAO, CCPO, HQENC. Special thanks to the Honorable CCPO and New India Insurance Company for extending support. We regret to inform that our members of society Mr. E. Bhaskara Rao, GL NO. 21475, EMP NO. 23313, C NO. 01PN, MPS, ND(V) AND MEMBER SHRI O SHIVA KUMAR, GL NO. 22371, EMP NO. 22654, C NO.11, FAB, ND(V) have expired in various accidents. The documents submitted by the family members to the society were already handed over to insurance company. The rest of the documents required for the claim are yet to come from their family members.

ఈ సంవత్సరం కూడా ప్రమాద బీమా, ఆరోగ్య బీమా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది. గత మూడు సంవత్సరాలగా ప్రమాద బీమా క్లైముల రేట్ పెరిగింది కనుక రుసుమును పెంచాలని ఇన్సూరెన్స్ కంపెనీ వారు కోరుతున్నారు. 10 సంవత్సరాల క్లైములు వివరాలను పంపిస్తూ రుసుమును పెంచకూడదని సొసైటి పాలకవర్గం కోరింది. దీనిపై న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనివారు నిర్ణయం చేయవలసి ఉన్నది. అవి రాగానే వివరాలను సభ్యులకు తెలియజేస్తాము.

<u>**మెడి క్లెయిమ్ :**</u> గత అనేక సంవత్సరాలుగా చాలా మంది సొసైటి సభ్యులు రూ. 20,000/-లు, రూ. 1,00,000/-లు మెడిక్లెయిమ్ పాలసీలో కొనసాగుతున్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ చట్టంలో తీసుకు వచ్చిన మార్పుల వలన, మెడిక్లెయిమ్ పాలసీ ద్వారా అందించే వైద్య సహాయానికి పరిమితులు విధించారు. అందువలన మనకు వాస్తవంగా జరిగిన వైద్య ఖర్చులుతో సంబంధం లేకుండా, మనం దరఖాస్తు చేసుకున్న బిల్స్ పూర్తిస్థాయిలో చెల్లించడం లేదు. చిన్న చిన్న జబ్బులకు లక్షల రూపాయలు మనం బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. దీనివలన రూ. 20,000/- మెడి క్లయిమ్ పాలసీ ఉపయోగం చాలా తక్కువగా ఉన్నది. వైద్య అవసరాలు పెరిగిన పరిస్థితుల్లో మెరుగైన పాలసీ కోసం మనం చెల్లించే రుసుము చాలా ఎక్కువగా ఉన్నది. అందుకని వాటిని పరిగణలోకి తీసుకోలేదు. రూ. 20,000/-ల మెడిక్లెయిమ్ పాలసీ ఉపయోగం తక్కువగా ఉన్నందున రూ. 20,000/-ల మెడిక్లయిమ్ పాలసీకి బదులుగా లక్ష రూపాయల పాలసీకి మారిపోతే మంచిదని పాలకవర్గం అభిప్రాయపడింది. కాబట్టి సభ్యులు తమ ప్రతినిధుల ద్వారా తమ అభిప్రాయాన్ని ఈ నెలలో జరగబోయే మహాజన సభకు తెలియజేస్తే తగు నిర్ణయం చేయబడుతుంది ఈ పథకంలో సభ్యుడు, సభ్యుని భార్య / భర్త, తల్లిదండ్రులు, పిల్లలు చేరవచ్చును.

వ్యక్తిగత ప్రమాద భీమా పథకం 16-04-2024, ఆరోగ్య భీమా పథకం 22-04-2024 నుండి అమల్లోకి వస్తుంది. ఈస్కీమ్‌లో ఇప్పటికే ఉన్న వారి సభ్యత్వం రెన్యువల్ చేయబడుతుంది. కొత్తగా చేరదలుచుకున్న వారు మరియు విరమించుకోవాలి అనుకునేవారు రాతపూర్వక దరఖాస్తు ద్వారా సొసైటికి తెలియజేయాల్సి ఉంటుంది.

The board of management has decided to continue PA Policy & Mediclaim policy this year as well. The insurance company wants to increase the premium as the accident insurance claims rate has increased over the last three years. Society has asked to maintain status quo by sending details of claims from last 10 years. New India Insurance Company has to make a decision.

<u>**Medi-claim Policy:-**</u> Over the past several years many members have been continuing Rs.20,000/- and Rs.1,00,000/- in the Medi-claim policy. Due to the changes brought in by the government in the insurance act, the medical assistance provided through the mediclaim plicy has been restricted. In this context, the expenses incurred by the membes were not paid in full with regard to the aount claimed. We are paying lakhs of rupes for minor health issues. Due to this, the utilization of the Rs.20,000/- mediclaim policy is not meet the requirement. Taking this into consideration, the managing committee is of the opined that it would be better to change to the Rs. 1,00,000/- policy. So if the members express their opinion through their representatives in the General Body which will be held this month, a suitable decision will be taken. Member, Spouse, Parents and Children can join in this scheme

Personal Accident and Medi-claim policies will come into effect from 16-04-2024 and 22-04-2024 respectively. Members who are already in the said policies their membership will be auto renewed. If any member wants to withdraw from above policies or to join in the scheme has to make application in writing to the society.

సభ్యులకు ప్రమాద భీమా, ఆరోగ్య భీమా వివరాలు త్వరలో తెలియజేయడం జరుగుతుంది. ఈ పథకంలో ప్రస్తుతం ఉండి, విరమించుకోవాలనుకునేవారు వ్రాతపూర్వక ధరఖాస్తును తేది. 30-03-2024 లోపు పంపించగలరు.

మెడిక్లయిమ్‌నకు సంబంధించిన లావాదేవీలన్ని VIDAL Health Pvt.Ltd. వారు చూస్తున్నారు. ఆఫీసు చిరునామా : సీతం పేట, సిటీ బ్యాంకు ప్రక్క రోడ్డు (నేషనల్ హైవేలో) వున్నది. ఫోను నెంబర్లు 0891-2754316, 6670197.

**గమనిక:** సభ్యునిపై ఆధారపడిన తల్లిదండ్రుల వయస్సు 70 సంవత్సరాల లోపు ఉండాలి. మరియు 25 సంవత్సరములలోపు ఉన్న పిల్లలకు మాత్రమే పాలసీలు ఇవ్వబడతాయి. ఈ పాలసీ పరిమితుల్లో లేనివారు రుసుము చెల్లించినా, ఈ పాలసీ వర్తించవని సభ్యులు గమనించగలరు.

**స్వీటు క్యాలెండర్ మరియు ID కార్డ్ కవర్లు:** ప్రతి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఇస్తున్న క్యాలెండర్ మరియు సంఘం డైరీ నుంచి 200 గ్రాముల కాజు బర్ఫీ మరియు 200 గ్రాములు కళాఖాండ్ స్వీట్‌ను మరియు ID కార్డ్ కవర్ ఈ సంవత్సరం సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఖర్చులు తగ్గించాలని భావించిన పాలకవర్గం క్యాలెండర్ల సంఖ్యను తగ్గించింది. స్వీటు బాగుందని అనేకమంది చెప్పారు. కొద్దిగా డ్రై అయిందని ఫిర్యాదు చేసినవారు ఉన్నారు. మార్చాలనీ మరి కొద్దిమంది సూచనలు చేశారు. వచ్చే సంవత్సరం ఏ స్వీట్ ఇస్తే బాగుంటుందో సభ్యులు సూచనలు, సలహాలు రాత పూర్వకంగా గాని లేదా సొసైటి మెయిల్ ఐడి అడ్రస్ incecs@gmail.com పంపవలసినదిగా కోరుచున్నాము. ఈ సంవత్సరం కొనుగోలు చేసిన ధరల వివరాలు ఈ క్రింది పట్టికలో ఇస్తున్నాము. పరిశీలించగలరు.

Details of Accident and Health Insurance will be communicated to the members soon. Those who are currently in these schemes and want to withdraw have to send applications before 30-03-2024.

The transactions of Mediclaims are monitored by "VIDAL Health Pvt Ltd. Phone Nos.0891-2754316, 6670197 located at Seethampeta Road, Beside City Bank.(Facing National Highway)

**Note :** The Insurances policies will be permitted to dependents of members below 70 years only. The children of member age should be below 25 years only. No relief will be given despite of paying permission.

**Calendar, Sweets, and ID Card Covers:-** On the occasion of new year, 200 grams of Khaju Barfi and 200 grams of Kalakand Sweet from Sangam dairy, an ID card cover and Calendar were given to the members. The board of management reduced the number of calendars to reduce the expenses. Many of the members appreciated the sweet whereas some members opined that it was a little dry. We would like to request the members to send suggestions either in writing or send a mail to the society mail address incecs@gmail.com regarding the sweet to issue next year. The details of the prices purchased this year are given in the table below. Can check

**New Year Compliment Expenditure**

| S.NO | ITEM | Tot. Qty | Unit | Rate in Rs. | Total Paid(Rs.) |
|---|---|---|---|---|---|
| 1 | Sweet | 7600 | 400 grms | 206.00 | 15,65,600 |
| 2 | Calendar Small | 9500 | One | 37.50 | 3,56,250 |
| 3 | Calendar-Office | 900 | One | 83.75 | 75,375 |
| 4 | ID Card Cover | 8000 | One | 24.90 | 1,99,200 |
| | | | | **TOTAL** | **21,96,425** |

**<u>రక్తదాన శిబిరం:</u>** ప్రతి సంవత్సరం సొసైటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం అందరికి తెలుసు. అందులో భాగంగానే సొసైటి వ్యవస్థాపక దినాన్ని పురస్కరించుకుని తేది 16-12-2023 (శనివారం)న, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బ్లడ్ బ్యాంక్ వారి ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 150 మంది సభ్యులు, కుటుంబ సభ్యులు మరియు తూర్పు నౌకాదళ ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ శ్రీమతి టి. ప్రవీణగారు, జాయింట్ రిజిస్ట్రారు, జిల్లా సహకార అధికారి, విశిష్ట అతిథిగా గౌరవ మేజర్ వైదేహి దవులూరి గారు, డిప్యూటి ప్రిన్సిపాల్ మెడికల్ ఆఫీసర్, నేవల్ డాక్ యార్డ్, రెడ్ క్రాస్ సొసైటి డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, విజయవంతం చేయుటకు సహకరించిన సొసైటి సభ్యులు, ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్, అసోసియేషన్ నాయకులు, వర్క్స్ కమిటి, క్యాంటీన్ కమిటి సభ్యులకు పాలకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

**<u>సొసైటీ కార్యాలయం షిఫ్టింగ్ గురించి :</u>** మన సొసైటి నావల్ బేస్‌లో కొత్తగా నిర్మితమయిన HQENC ANNEXE బిల్డింగ్ 2 అంతస్తు “డి” బ్లాక్ నుండి సేవలు అందిస్తున్న సంగతి మీకు తెలుసు. ఈ మధ్య కాలంలో కొన్ని డిపార్ట్మెంట్లతో పాటు సొసైటిని కూడా INS EKSILA ప్రక్కన ఉన్న INHS KALYANI ఆధ్వర్యంలోని ఆరోగ్యా కాంప్లెక్స్ లోకి మార్చవలసి ఉంటుందని, దానికి గల అనుకూలతలను పరిశీలించాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవర్గం అక్కడికి వెళ్లి కేటాయించిన బహుళ అంతస్తుల భవనం మరియు అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. తూర్పు నౌకాదళ కేంద్రంలోని అన్ని యూనిట్లలోని ఉద్యోగులు, సొసైటిలో సభ్యులుగా ఉన్నారు. 1955 నుండి FOC-IN-C గారు ఆధ్వర్యంలో ఉంటూ, నావెల్ బేస్ నుండి సభ్యులకు సేవలందిస్తున్నది.

**<u>CONDUCTING OF BLOOD DONATION CAMP:-</u>** It is aware to everyone that every year the society is conducting welfare activities. As part of welfare activity and formation day of the Society, 150 members, family members and employees of Eastern Naval Command participated and donated blood in a blood donation camp organized by the Indian Red Cross Society Blood Bank on their premises on 16-12-2023. In this program, Hon’ble Mrs T. Praveena, Joint Registrar, District Cooperation Officer was the chief guest and Hon’ble Major Vaidehi Davuluri, Deputy Principal Medical Officer, Naval Dock Yard, Indian Red Cross Society doctors are guest of honour participated. On behalf of the management, we would like to express our special thanks to the officials who participated in this program, the society members, representatives, trade union, association leaders, works committee and canteen committee members who contributed to making it a success.

**<u>Shifting of Society Office</u>**: Presently, our society is functioning from the second floor “D” block of newly constructed HQENC ANNEXE BUILDING in Naval Base. Recently, the authorities have issued orders to some departments including society to examine the premises and their suitability for shifting to the Arogya complex, which is adjacent to EKSILA. The board of management went there and inspected the proposed multi-storied building and the conditions. Employees of all units under Eastern Naval Command are members of the society. Since 1955, the society has been serving our members from the Naval base under the aegis of FOC-in-C. We requested the authorities that the Arogya

ఆరోగ్యా కాంప్లెక్స్ అన్ని యూనిట్లకు దూరంగా ఉండటమే కాక సభ్యుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని తెలియజేశాము. మన సొసైటి పాలకవర్గం చెప్పిన విషయాలను సహృదయంతో అర్థం చేసుకున్న మన కమాండ్ యాజమాన్యం ప్రస్తుతానికి యధాస్థితిని కొనసాగించుటకు అంగీకరించింది. భవిష్యత్తులో నేవల్ బేస్ లో ఉన్న యుటిలిటి కాంప్లెక్స్ కు మారవలసి ఉంటుందని తెలియజేశారు. మీ అందరి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడంతో పాటు, సభ్యులు అందరి తరపున యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

